## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 182 | ఆదివారం, ఫిబ్రవరి 2, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## రక్షణ బడ్జెట్ రూ.6.81 లక్షల కోట్లు.. ఏం చేస్తారో తెలుసా..?

2లో



## నగల ధరలు తగ్గుతాయా..?

2లో




## బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలు

# వేతన జీవులపై కరుణ



## 2047 కల్లా వికసిత భారతే లక్ష్యం

### పది రంగాల్లో ప్రగతిపై ప్రత్యేక దృష్టి

### సాగు, ఎంఎస్ఎంఈ, పెట్టుబడులే గ్రోత్ ఇంజన్లు

- ఆర్థికం సహా ఆరు కీలక రంగాల్లో భారీ సంస్కరణలు
- గమ్యస్థానం: వికసిత భారత్
- దారిదీపం: సమష్టి కృషి
- ఇంధనం: కొత్త తరం సంస్కరణలు


స్థూలంగా చెప్పాలంటే 2025%-%25 కేంద్ర బడ్జెట్లో నిర్మలమ ఆవిష్కరించిన పంచ రంగుల చిత్రం సారాంశమిదే! మధ్య తరగతి కొనుగోలు శక్తిని, తద్వారా అంతిమంగా ఆర్థిక వృద్ధి రేటును ఇతోధికంగా పెంచడం, ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను విస్తృతపరచడమనే మోదీ ప్రభుత్వ లక్ష్యాలను బడ్జెట్లో ఘనంగానే ఆవిష్కరించారు విత్త మంత్రి. "ఇది సామాన్యుల బడ్జెట్. 2047 నాటికి వికసిత భారత్ కల సాకారం దిశగా ఇదో పెద్ద ముందడుగు" అని చెప్పుకున్నారు.

పౌరులందరి ప్రగతే (సబ్ కా వికాస్) లక్ష్యంగా పలు పథకాలను, చర్యలను ప్రతిపాదించారు. 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అన్న తెలుగువారి అడుగుజాడ గురజాడ పంక్తులతో ప్రసంగం మొదలు పెట్టారు. 'పేదరికం లేని సమాజం, అందరికీ అందుబాటులో ఉండే నాణ్యమైన, పాఠశాల విద్య, వైద్య సదుపాయాలు, నైపుణ్యంతో కూడిన కార్మిక శక్తి%-%వారికి మెరుగైన ఉపాధి, మహిళల్లో కనీసం 70 శాతం మందికి ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వామ్యం, భారత్‌ను ప్రపంచ ఆహార పాత్రగా తీర్చిదిద్దేలా రైతన్నకు వెన్నుదన్నుగా నిలవడం' తమ ప్రభుత్వ లక్ష్యాలని పేర్కొన్నారు. వాటి సాధనకు 'ఆర్థిక వృద్ధి%-%ఉత్పాదకత, గ్రామీణ స్వావలంబన, వృద్ధి పథంలో సమష్టి అడుగులు, మేకిన్ ఇండియా ద్వారా నిర్మాణ రంగానికి పెద్దపీట, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మరింత తోడ్పాటు, ఉద్యోగిత ఆధారిత వృద్ధి, మానవ వనరులపై భారీ పెట్టుబడులు, రక్షిత ఇంధన సరఫరాలు, ఎగుమతులు, ఇన్నోవేషన్లకు ఇతోధిక ప్రోత్సాహం'...

2లో

## రాష్ట్రానికి కేంద్రం దన్ను

- రాష్ట్రానికి నిధులు తెచ్చుకునేందుకు కేంద్ర బడ్జెట్‌లో పుష్కల అవకాశాలు
- మెట్రో రైలు, పోర్టులు, ఎయిర్‌పోర్టులకు మంచి రోజులు
- వ్యవసాయం, విద్య అభివృద్ధికి ఆస్కారం
- వ్యూహాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లడమే కీలకం



అమరావతి: కేంద్రం ఇది వరకే హామీ ఇచ్చిన పోలవరం, విశాఖ ఉక్కు మినహా.. ఈ బడ్జెట్‌లో నేరుగా ఆంధ్రప్రదేశ్‌కు భారీ కేటాయింపులేమీ చూపించలేదు. అలాగని రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని కాదు. అన్నీ బడ్జెట్‌లోనే చూపించరు. విశాఖ ఉక్కుకు ఇటీవల రూ.11,418 కోట్ల ప్యాకేజీ ప్రకటించడమే దానికి నిదర్శనం. 2024-25 బడ్జెట్‌లో ఆ ప్రతిపాదన లేదు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ఆ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లడం, ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేయడంతో... గత నెలలో కేంద్రం ప్యాకేజీ ప్రకటించింది. 2024-25 బడ్జెట్ సవరించిన అంచనాల్లోనే రూ.8,423 కోట్లు చూపించింది.

2లో



## ఆప్ ఆశలపై ఐటీ దెబ్బ!

భారీ ఐటీ మినహాయింపు ప్రకటనతోఆప్ శిబిరంలో ప్రకంపనలు

ఢిల్లీలో 67 శాతమున్న మధ్యతరగతిపై గట్టి ప్రభావం!

మూడు రోజుల్లోనే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

కేజ్రీవాల్ 'హ్యాట్రిక్' ఆశలకు గండి?

## దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్: చంద్రబాబు

## కేంద్ర బడ్జెట్‌పై సీఎం రేవంత్ అసంతృప్తి!

- రాష్ట్రం పెట్టిన ప్రతిపాదనలు, బడ్జెట్ కేటాయింపులపై ఆర్థికశాఖ అధికారులతో సమీక్ష
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు
- బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై లేఖ రాసే యోచన
- రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పనపైనా చర్చ



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర మంత్రులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం. శనివారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆర్థికశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

# రక్షణ బడ్జెట్ రూ.6.81 లక్షల కోట్లు.. ఏం చేస్తారో తెలుసా..?

కేంద్ర బడ్జెట్ 2025–26లో రక్షణ రంగానికి రూ.6,81,210 కోట్లు కేటాయించారు. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతీయ భద్రతా భూభాగంలో సాయుధ దళాలను ఆధునీకరించడానికి వ్యూహాత్మక నిబద్ధతను తెలియజేస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూ.6.22 లక్షల కోట్లతో పోలిస్తే ఈ కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. రక్షణ సామర్థ్యాలను పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

**రక్షణ బడ్జెట్‌లోని ముఖ్యాంశాలు**

మూలధన వ్యయంలో కొత్త ఆయుధాలు, విమానాలు, యుద్ధనౌకలు, ఇతర సైనిక హార్డ్‌వేర్లలో పెట్టుబడులు పెడుతారు. 2024–25లో మూలధన వ్యయం రూ.1.72 లక్షల కోట్లు కాగా, సవరించిన అంచనాలు రూ.1,59,500 కోట్లుగా ఉన్నాయి.

**రెవెన్యూ వ్యయం: రూ.4,88,822 కోట్లు**

ఇందులో రోజువారీ నిర్వహణ ఖర్చులు, జీతాలు, పింఛన్లు ఉంటాయి. సైనిక పింఛన్లకు రూ.1,60,795 కోట్లు కేటాయించడం రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు అద్దం పడుతోందని మంత్రి అన్నారు.

**ఆధునీకరణపై దృష్టి**

పెంచిన బడ్జెట్ కేటాయింపులు భారత సాయుధ దళాలలో ఆధునికీకరణ అవసరాన్ని తీర్చడానికి ఉద్దేశించినవి. ఆపరేషనల్ సంసిద్ధతను పెంపొందించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక పరికరాలపై పెట్టుబడి పెట్టనున్నారు. సైనిక స్థావరాలు, శిక్షణ సౌకర్యాలు, లాజిస్టిక్స్‌తో సహా రక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఈ నిధులు ఉపయోగపడుతాయి. పటిష్టమైన రక్షణ వ్యవస్థను నిర్ధారించడానికి అత్యాధునిక ఆయుధ వ్యవస్థలు, విమానాలు, నౌకాదళ నౌకలను కొనుగోలు చేస్తారు.



# నగల ధరలు తగ్గుతాయా..?

కేంద్ర బడ్జెట్ 2025లో ఆభరణాలపై కస్టమ్స్ సుంకాలను గణనీయంగా తగ్గిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఫిబ్రవరి 2, 2025 నుంచి ఆభరణాలపై కస్టమ్స్ సుంకాన్ని (ఐటమ్ కోడ్ 7113–విలువైన లోహం లేదా విలువైన లోహంతో కప్పబడిన ఆభరణాలు, భాగాలు) 25 శాతం నుంచి 20 శాతానికి తగ్గిస్తున్నట్లు చెప్పారు. అదనంగా ప్లాటినం ఆభరణాల తయారీలో ఉపయోగించే ప్రత్యేక వస్తువులపై సుంకాన్ని 25% నుంచి 5%కు తగ్గించారు. వినియోగదారులకు తక్కువ ధరలు: కస్టమ్స్ సుంకం తగ్గింపు వల్ల ఆభరణాల ధర తగ్గుతుందని, వినియోగదారులకు మరింత చౌకగా అవి లభిస్తాయని భావిస్తున్నారు. ఇది లగ్జరీ ఆభరణాల వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటుంది. అధిక సుంకాలు తరచుగా ధరలు పెరిగేందుకు దారితీస్తాయి.

**దేశీయ డిమాండ్‌కు ఊతం**

ఆభరణాలు మరింత చౌకగా మారడంతో దేశీయ డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ఇది దేశీయంగా తయారయ్యే ఆభరణాల అమ్మకాల వృద్ధికి తోడ్పడుతుంది.

**తయారీదారులకు లాభదాయం**

ప్లాటినం ఆభరణాల తయారీకి ఉపయోగించే వస్తువులపై సుంకాల తగ్గింపు వల్ల తయారీదారులకు పెట్టుబడి ఖర్చులు తగ్గినట్లవుతుంది. ఇది వారి లాభదాయకతను పెంచుతుంది. ఇది మొత్తం రత్నాలు, ఆభరణాల పరిశ్రమకు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

# బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలు

అధికమొత్తంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ 2025 ప్రసంగంలో కీలక ప్రకటన చేశారు. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) పరిమితిని 74% నుంచి 100%కు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ మార్పు చాలా బీమా రంగంలో అవసరమైన మూలధనం సమకూరుతుందని, పోటీని పెంచుతుందని, దేశవ్యాప్తంగా బీమా వ్యాప్తిని మెరుగుపరుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ చర్య 2047 నాటికి 'అందరికీ బీమా' అనే ప్రభుత్వ విజన్‌కు అనుగుణంగా ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. విదేశీ పెట్టుబడులకు సంబంధించిన ప్రస్తుత నిబంధనలు, షరతులను సమీక్షించి కేంద్రం వాటిని సరళీకృతం చేయనుంది. ఎఫ్‌డీఐ పరిమితిని పెంచడం వల్ల మరిన్ని గ్లోబల్ ఇన్సూరెన్స్ కంపెనీలను ఆకర్షించడం, పోటీని పెంచడం, కొత్త మార్కెట్‌ను తీసుకురానున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. ఈ సంస్కరణ బీమా సంస్థలు ఒకే విధానంతో తమ వ్యాపారాన్ని నిర్వహించడానికి, కార్యకలాపాలను మరింత క్రమబద్ధీకరించడానికి అనుమతిస్తుంది.




# వేతన జీవులపై అనూహ్య కరుణ



(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం 2025%–%26 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.50,65,345 కోట్లతో కూడిన పద్దును పార్లమెంటుకు సమర్పించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య లోటు 4.4 శాతం ఉండొచ్చని మంత్రి జోస్యం చెప్పారు. జీడీపీ వృద్ధి రేటు 6.3 శాతానికే పరిమితం కావచ్చన్న అంచనాల నేపథ్యంలో సంక్షేమాన్ని, సంస్కరణలను పరుగులు పెట్టించేలా పలు చర్యలను ప్రతిపాదించారు. 74 నిమిషాల బడ్జెట్ ప్రసంగంలో ఆమె ఏమేం చెప్పారంటే...

**పరిశ్రమలకు మహర్దశ**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ)ల్లో పెట్టుబడులను రెట్టింపునకు పైగా పెంచనున్నట్టు మంత్రి వివరించారు. "ప్రస్తుతం కోటికి పైగా ఎంఎస్‌ఎంఈల ద్వారా 7.5 కోట్ల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. వాటికి ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లకు పైగా రుణ సదుపాయం అందనుంది. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు రుణ పరిమితి రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు, స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెరగనుంది. తయారీ రంగంలో మేకిన్ ఇండియాకు మరింత ప్రాధాన్యం దక్కనుంది" అని చెప్పారు.

**చదువుకు జేజే**

ఈ ఏడాది మెడికల్ కాలేజీలు, బోధనాసుపత్రుల్లో 10 వేల అదనపు సీట్లు, ఐఐటీల్లో కనీసం 6,500 అదనపు సీట్లు అందుబాటులోకి రానున్నట్టు విత్త మంత్రి ప్రకటించారు. "రూ.500 కోట్లతో సాగు, ఆరోగ్యం తదితర రంగాల్లో కృత్రిమ మేధలో సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటవుతాయి. భారత్‌నెట్ ప్రాజెక్టు కింద గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నింటికీ బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం అందుబాటులోకి తేనున్నాం. బాలల్లో శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించేందుకు సర్కారీ స్కూళ్లలో వచ్చే ఐదేళ్లలో 50 వేల అటల్ టింకరింగ్ ల్యాబులు ఏర్పాటవుతాయి. 'భారతీయ భాషా పుస్తక్' పథకంతో స్థానిక భాషల్లోని ప్రభుత్వ పాఠ్య పుస్తకాలన్నీ డిజిటల్ రూపంలో అందుబాటులోకి వస్తాయి" అని తెలిపారు.

**పట్టణాలకు ప్రాధాన్యం**

పట్టణాలను గ్రోత్ హబ్‌లుగా తీర్చిదిద్దడానికి రూ.లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా అమలు చేసే ప్రతి పథకంలోనూ నాలుగో వంతు నిధులను కేంద్రం అందజేస్తుంది. 2047 కల్లా కనీసం 100 గిగావాట్ల అణు విద్యుదుత్పత్తే లక్ష్యంగా న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు.

**మెడికల్ టూరిజానికి ఊపు**

మెడికల్ టూరిజంలో భాగంగా రూ.20 వేల కోట్లతో 'హీల్ ఇన్ ఇండియా' పథకాన్ని ప్రకటించారు. దేశవ్యాప్తంగా మరో 50 పర్యాటక ప్రాంతాలను స్థానిక ఉపాధి కేంద్రాలుగా తీర్చిదిద్దుతామన్నారు. మరో 120 పట్టణాలను ఉడాన్ పథకం పరిధిలోకి తేవడం ద్వారా వచ్చే పదేళ్లలో మరో 4 కోట్ల మందికి విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తెస్తామని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించి సింగిల్ విండో సదుపాయంగా 'భారత్ ట్రేడ్‌నెట్'ను అందుబాటులోకి తెస్తామన్నారు.

**సాగుకు పట్టం...**

వ్యవసాయ రంగానికి పట్టం కట్టేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని నిర్మల ప్రకటించారు. "7.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చేలా కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నాం. అసోంలో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంలో భారీ యూరియా ప్లాంటు ఏర్పాటవనుంది. వ్యవసాయోత్పత్తి, నిల్వ సామర్థ్యం పెంపు తదితర లక్ష్యాలతో రాష్ట్రాల భాగస్వామ్యంతో 100 జిల్లాల్లో ప్రధానమంత్రి ధనధాన్య కృషీ యోజన అమలవనుంది. రూరల్ ప్రాస్పరిటీ అండ్ రెజీలియన్స్ పథకంతో ఈ పథకంతో గ్రామీణ మహిళలు, యువ రైతులు, చిన్న, సన్నకారు రైతులకు బాగా లబ్ధి చేకూరుతుంది. వంట నూనెల ఉత్పత్తి తృణధాన్యాల సాగులో ఆత్మనిర్భరత సాధనకు ప్రాధాన్యమిస్తున్నాం. కూరగాయ లు, పళ్ల సాగుకు సమగ్ర పథకం తేనున్నాం. జన్యు బ్యాంకుల ద్వారా విత్తన నిల్వ సా మర్థ్యం పెంపొందిస్తాం" అని వివరించారు.

## ఇది ప్రజల బడ్జెట్: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ప్రజల బడ్జెట్‌గా అభివర్ణించారు. ఇది ప్రతి భారతీయుడి కలలను నెరవేరుస్తుందని అన్నారు. బడ్జెట్‌లో తీసుకున్న చర్యలవల్ల ప్రజల మధ్య మరింత డబ్బు చలామణి అవుతుందని, ఆయా రంగాల్లో పెట్టుబడులకు ఊతం ఇస్తుందని, ఇది దేశ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.




# కేంద్ర బడ్జెట్‌పై సీఎం రేవంత్ అసంతృప్తి!

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా రాష్ట్రం నుంచి కేంద్రానికి చేసిన ప్రతిపాదనలు, బడ్జెట్‌లో కేంద్రం చేసిన కేటాయింపులపై ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సీఎంతో పాటు మంత్రులకు వివరించారు. రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేవని, కేంద్ర పన్నుల్లో వాటా, గ్రాంట్లు, సీఎస్ఎస్ పథకాల ద్వారా నిధులు, అన్ని రాష్ట్రాలతోపాటు మౌలిక సౌకర్యాల కల్పనలో భాగంగా వచ్చే నిధులు మాత్రమే కేంద్ర బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి వస్తాయని ఆయన వివరించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసే అంశాన్ని పరిశీలించాలని సీఎం కోరినట్టు సమాచారం. రాష్ట్రానికి ఏ ఒక్క పథకానికి నిధులు ప్రత్యేకంగా లేని అంశంపై పార్లమెంట్ సభ్యులు లోక్‌సభలో గట్టిగా నిలదీసే అంశాన్ని కూడా చర్చించినట్టు తెలిసింది. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్న ఏ ఒక్క ప్రాజెక్టుకు నిధులు సమకూరేలా చర్యలు తీసుకోకపోవడంపై సీఎం రేవంత్‌రెడ్డి తన అసంతృప్తి వ్యక్తం చేసినట్టు చెబుతున్నారు. సమావేశాలు ముగిసేలోగా రాష్ట్రానికి న్యాయం జరిగేలా లోక్‌సభలో ఎంపీలు పోరాటం సాగించాలన్న అభిప్రాయాన్ని సీఎం వ్యక్తం చేశారంటున్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రానికి లేఖ రాసే అంశాన్ని కూడా పరిశీలించినట్టు తెలిసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయాల్సిన బడ్జెట్ ప్రతిపాదనలు, ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఖర్చుల వివరాలను కూడా సీఎం, మంత్రులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను వాస్తవానికి అనుగుణంగా తయారు చేయాలని, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తయారు చేయాలని సీఎం ఆర్థికశాఖ అధికారులను ఆదేశించారు.

# రాష్ట్రానికి కేంద్రం దన్ను

(మొదటి పేజీ తరువాయి)

ఈ బడ్జెట్‌లో మిగతా రూ.2,995 కోట్లు ప్రతిపాదించింది. రాష్ట్ర ప్రభుత్వం పట్టుబట్టి, మన అవసరాల్ని, వివరించి, కేంద్రాన్ని ఒప్పించడం ద్వారా బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయించిన నిధుల నుంచి మెజారిటీ వాటా రాబట్టుకోవచ్చుడానికి విశాఖ ఉక్కు ప్యాకేజీయే నిదర్శనం. ఇలాగే వ్యూహాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లి కేంద్రాన్ని ఒప్పించి, నిధులు తెచ్చుకోవడానికి ఈ పద్దులోనూ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

**గరిష్ఠ ప్రయోజనం పొందే వీలు**

2024తో ముగిసిన జలజీవన్ మిషన్ గడువును కేంద్రం 2028 వరకు పొడిగించింది. దీంతో రాష్ట్రం గరిష్ఠ ప్రయోజనం పొందే వీలుంది. పెద్ద రాష్ట్రాల్లో మెట్రో రైలు ప్రాజెక్టు లేని ఏకైక రాష్ట్రం ఏపీనే. విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు తొలి దశలో రూ.22 వేల కోట్ల నిధులు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్‌లు కూడా పంపింది. గట్టిగా ప్రయత్నిస్తే ఈ ప్రాజెక్టులకు నిధులు తెచ్చుకోవచ్చు. కొత్తగా 120 విమానాశ్రయాలు అభివృద్ధి చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించడం.. రాష్ట్రంలో ఏడు కొత్త విమానాశ్రయాల్ని అభివృద్ధి చేయాలన్న ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యసాధనలో తోడ్పడుతుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్ని అనుసంధానిస్తూ విమాన సర్వీసులు నడిపేందుకు ఉడాన్ పథకం ఎంతో ఉపయోగం. పౌరవిమానయానశాఖ మంత్రిగా రామ్మోహన్‌నాయుడు ఉండటం కలిసొచ్చే అంశం. ప్రధానమంత్రి ఆవాస్ యోజన–అర్బన్ కింద రూ.3 వేల కోట్లు, గ్రామీణ్ యోజన కింద రూ.1,500 కోట్ల వరకు తెచ్చుకునే వీలుంది. వీటితో పట్టణ ప్రాంతాల్లో 7 లక్షల ఇళ్లు, గ్రామాల్లో 1.60 లక్షల గృహాలు పూర్తి చేయవచ్చు.

కొత్తగా అమల్లోకి రానున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన–2.0కి కేటాయించిన రూ.3,500 కోట్లలో రూ.200 కోట్లు, పరిశ్రమల్లోని కార్మికుల కోసం తెచ్చిన 'ఇండస్ట్రియల్ హౌసింగ్' పథకం నుంచి రూ.200 కోట్లు దక్కే అవకాశముంది.

**మౌలిక వసతుల రంగానికి ఊపిరి!**

నౌకా వాణిజ్యానికి ఏపీని గేట్‌వేగా మార్చాలని చంద్రబాబు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. మారిటైమ్ బోర్డుకు ఈ బడ్జెట్‌లో కేటాయించిన రూ.25 వేల కోట్లలో మెజారిటీ నిధులు తెచ్చుకునే వెసులుబాటు ఉంది. ఎంఎస్ఎంఈలకు రుణ పరిమితిని రూ.5 కోట్ల నుంచి రూ.7 కోట్లకు, స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంచడం ఆయా రంగాల అభివృద్ధికి తోడ్పడుతుంది.

'అర్బన్ ఛాలెంజ్ ఫండ్' కింద ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన రూ.10,000 కోట్ల నుంచి నిధులు తెచ్చుకోవచ్చు. ఈ బడ్జెట్ ప్రకారం కేంద్ర పన్నుల్లో ఆంధ్రప్రదేశ్ వాటాగా రూ.57,566 కోట్లు వస్తుంది. గత బడ్జెట్‌తో పోలిస్తే సుమారు రూ.7 వేల కోట్లు పెరిగింది.

# ఆప్ ఆశలపై ఐటీ దెబ్బ!

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ సారథి అరవింద్ కేజ్రీవాల్ హ్యాట్రిక్ ఆశలకు ఎలాగైనా గండి కొట్టేందుకు కృతనిశ్చయంతో ఉన్న మోదీ సర్కారు ప్రచారం చివరి దశకు చేరిన వేళ తురుపుముక్కను గురి చూసి మరీ వదిలింది. రాజధానిలో మూడొంతుల దాకా ఉన్న వేతన జీవులను ఆకట్టుకునేలా 'ఐటీ మినహాయింపుల' అస్త్రాన్ని ప్రయోగించింది! వారికి ఆదాయ పన్ను మినహాయింపు పరిధిని ఎవరూ ఊహించని విధంగా ఏకంగా రూ.12 లక్షలకు పెంచింది. శనివారం నాటి కేంద్ర బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ మేరకు చేసిన ప్రకటన ఆప్ శిబిరంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇది నిజంగా మోదీ మాస్టర్‌స్ట్రోకేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరో మూడు రోజుల్లో (బుధవారం) జరగనున్న ఢిల్లీ ఎన్నికల పోలింగ్‌లో ఐటీ మినహాయింపు ప్రభావం గట్టిగానే ఉండగలదని వారంటున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ మధ్య ప్రతిష్టాత్మక పోరుకు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు వేదికగా మారాయి. పాతికేళ్ల తర్వాత ఎలాగైనా గెలుపు ముఖం చూసేందుకు కాషాయ పార్టీ, వరుసగా మూడో విజయం కోసం ఆప్ ఇప్పటికే ఓటర్లకు లెక్కలేనన్ని వాగ్దానాలు చేశాయి. రాజధాని జనాభాలో 97 శాతం నగర, పట్టణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. వారిలోనూ మధ్య తరగతి వర్గం ఏకంగా 67 శాతానికి పైగా ఉంది. దాంతో వాళ్లను ఆకట్టుకోవడానికి రెండు పార్టీలూ శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి. పదేళ్లపాటు సామాన్యులు, అల్పాదాయ వర్గాలే లక్ష్యంగా సంక్షేమ, అభవృద్ధి పథకాలు అమలు చేస్తూ వచ్చిన ఆప్ ఈసారి ప్రభుత్వ వ్యతిరేకత, కేజ్రీవాల్‌పై అవినీతి మచ్చ తదితరాలతో సతమతమవుతోంది. ఈ ప్రతికూలతలను అధిగమించేందుకు మిడిల్‌క్లాస్‌పై గట్టిగా దృష్టి సారించింది.

## దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

వెలగపూడి ఎ వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ప్రశంసించారు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025–26పై ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్‌ను ఆమె ప్రవేశపెట్టారని ర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బడ్జెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బడ్జెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్, ఈ బడ్జెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి.





ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 01

తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు జన్నారం మండలంలోని రాంపూర్, జన్నారం టౌన్ సహా దుబాయ్ లో కూడా ఉత్సాహంగా జరగాయని వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కల్లెడ భూమయ్య మాట్లాడుతూ "తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి" ఏర్పడి 5సంవత్సరాలు అవుతోంది, 5సంవత్సరాల్లో గల్ఫ్ కార్మికుల హక్కుల కోసం, వారి కుటుంబాల అభివృద్ధి కోసం సమితి కృషి చేసిందని అన్నారు. అమరులైన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయంతో కార్మికులకు అండగా నిలిచిందని అన్నారు.మా కమిటీ నుండి మా శక్తి మీర సహాయాలు చేసినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నుండి గల్ఫ్ కార్మికులకు అందాల్సిన సహాయము అందుట లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం 205 జీవో విడుదల చేసినప్పటికీ గల్ఫ్ బోర్డు ఏర్పాటు కొరకు అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు చేయలేదని, తొందరగా అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేసి 500 కోట్లతో గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర సలహాదారులు మగ్గిడి తిరుపతి, దుబాయ్ శాఖ అధ్యక్షులు మహమ్మద్ అలీమ్ మండల జనరల్ సెక్రెటరీ దుమ్మల ఎల్లయ్య, జన్నారం టౌన్ సభ్యులు మర్రిపల్లి అంజయ్య ఎరుకల రమేష్ గౌడ్, ఖాదర్ ఖాన్, సింగపూర్ అధ్యక్షులు కోడి జుట్టునరేష్, రాజశేఖర్ జంగిలి వెంకటేష్, మైబూబ్, మేడిశెట్టి రవికుమార్, రాంపూర్ గ్రామ కమిటీ సభ్యులు లింగాల వెంకటేష్, అలుగులూరి భాను, వేముల సత్తయ్య, సొంత పూరి రాజేష్, నంబయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి మున్సిపల్ కమిషనర్ గా రామలింగం బాధ్యతలు స్వీకరణ

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.01)

జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపల్ నూతన కమిషనర్ గా జి.రామలింగం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన కమిషనర్ రామానుజుల రెడ్డి బదిలీపై వెళ్లారు.రామలింగం బదిలీపై బోడుప్పల్ నుండి భువనగిరి వచ్చారు.పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.




## నూతన ఫ్యాన్సీ స్టోర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.01)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కట్ట స్వప్న రాజేంద్ర ప్రసాద్ నూతన ఫ్యాన్సీ స్టోర్ ప్రారంభిత్సవానికి విచ్చేసి,రిబ్బన్ కట్ చేసి ఫ్యాన్సీ స్టోర్ ని ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,బీబీనగర్ మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి,బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో కట్ట నర్సింహ,కట్ట ప్రభాకర్,కట్ట వినోద్,మణికంఠ,శివ,తదితరులు పాల్గొనటం జరిగింది.





## మార్కండేశ్వర స్వామికి లక్ష పుష్పార్చన మార్కండేయ మహర్షికి డోలారోహణము

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.01)

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రోజున శ్రీ మార్కండేశ్వర స్వామికి లక్షపుష్పార్చన గావించారు.శ్రీ మార్కండేయ మహర్షి జన్మదినోత్సవం పురస్కరించుకొని,ఆలయ ప్రాంగణంలో డోలారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తడక రమేష్ దంపతులచే భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీత సత్యనారాయణ,టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్,పద్మ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి తో పాటు,ధర్మకర్తల మండలి ప్రతినిధులు,భక్తజనులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

కొడంగల్ మండల్ ఫిబ్రవరి 1 జనసముద్రం న్యూస్

ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్ లక్షల డప్పులు వెల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేద్దాం...ప్రభుత్వం కమిషన్ల పేరుతో కాలయాపన చేయడం మానుకోవాలి...కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి వేల సంఖ్యలో డప్పుతో కదలాలి...ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్కన్న మాదిగ...ఎమ్మార్పీఎస్ జిల్లా కార్య దర్శి ఆర్ అంజి మాదిగ.ఆగస్టు 1న భారత అత్యున్నత న్యాయస్థానం 7గురితో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సానుకూల తీర్పునిచ్చి.. ఆయా రాష్ట్రాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసుకోవచ్చని వర్గీకరణ న్యాయబద్ధమని తెలిపింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా సుప్రీం తీర్పును స్వాగతించి వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపడతామని హామీ ఇచ్చి దాదాపుగా నాలుగు నెలలు గడుస్తున్నా ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం ద్వారా మాదిగలకు రావలసిన ఉన్నది చదువుల అవకాశాలు ఉద్యోగ అవకాశాలు సంక్షేమ రాజకీయ అవకాశాలు కోల్పోతున్న కాబట్టి తొందరగా చేయాలని డిమాండ్ చేశారు...వర్గీకరణ పై కాలయాపన చేయకుండా నిర్లక్ష్యం చేయకుండా వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్తో ఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా మాదిగల అస్తిత్వమైన డబ్బుతో లక్షల డబ్బులు వేల గొంతుల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ పిలిపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడానికి నేడు కొడంగల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కుడలి వద్ద లక్షల డబ్బులు వెల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన వాల్పోస్టర్ కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మాల్కన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్య దర్శి ఆర్ అంజి మాదిగ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట



నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.. కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాదిగ మాదిగ ఉప కులాలు సంకను డప్పుతో హైదరాబాద్కు పయనం కావాలని మన ఆకాంక్షను నెరవేర్చుకోవాలని కోరారు ..ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగితేనే మనకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతాయని. కాబట్టి అందరూ వ్యక్తిగతంగా బయలుదేరలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్య దర్శి ఆర్ అంజి మాదిగ కొడంగల్ తాలూకా అంబేద్కర్ అద్యక్షుడు యు రమేష్ బాబు డేవిఎంసి నంబర్ దస్తప్ప మాజీ సర్పంచ్ రమేష్ ఎం ఎస్ పి కలమండలి ఎం ఎస్ ఎఫ్ కొడంగల్ అధ్యక్షులు మదు మాదిగా ఎం ఎస్ పి కళా మండలి మైలారం శీనన్న ఎమ్మార్పీఎస్ రేగడి మైలారం అధ్యక్షుడు యేసు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నయ్య మాదిగ కాశప్ప మాదిగ శైలు మాదిగ . సిద్దు మాదిగ అశోక్ మాదిగ, నాగేష్ మాదిగ దశరథ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# మండి రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా

**టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

**మండి వాసులకు మద్దతుగా నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.01)

జనసముద్రం న్యూస్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగచెర్ల మేకల మండిలో మేకల రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున్న తరలి వెళ్ళి వారికి సంఘీభావం గా తెలిపారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మేకల మండిలో గత 25 సంవత్సరాలుగా ఎన్నో సమస్యలు ఉన్న డబ్బులు ధ్యేయంగా కాంట్రాక్టర్ పట్టించుకోవడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు.మొన్నటితో కాంట్రాక్టర్ ముగియడంతో అధికారులు మండికి తాళాలు వేయటంతో మండినే నమ్ముకొని ఉన్న కార్మికులు,రైతులు,కటింగ్ వాలాలు అందరూ ఆందోళన చెందటంతో మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ మేరకు అధికారులతో మాట్లాడి ప్రస్తుతం సమస్యను పరిష్కారించి తాళాలు తెరిపించారు.ఈ సమస్య శాశ్వత పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల



నర్సింహా రెడ్డి,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు గారికి ఘన సన్మానం







జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 2 హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి అలవాల రవికుమార్ ఈరోజు హుజూర్నగర్ పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు ఐదు సంవత్సరాల కాలం మున్సిపాలిటీలో ప్రజాప్రతినిధిగా పూర్తి చేసుకున్న సందర్భంగా హుజూర్ నగర్ బి ఆర్ఎస్ పట్టణ పార్టీ పక్షాన ఘనమైన సన్మానాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి బెల్లంకొండ అమర్ మరియు ములకలపల్లి రాంబాబు మాట్లాడుతూ హుజూర్నగర్లో మున్సిపల్ ఎన్నికల్లో 19 మంది టిఆర్ఎస్ పార్టీ పక్షాన నిలబడి గెలిచిన తర్వాత బి ఆర్ఎస్ పార్టీ అధికారం పోగానే కౌన్సిలర్లంతా కాంగ్రెస్ పార్టీలోకి వలస వెళ్లడం చివరకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు గారు పార్టీ నే పరమావధిగా భావించి బిఆర్ఎస్ పార్టీలో కొనసాగి నేటికి ప్రజాప్రతినిధిగా పూర్తి కాలం చేసుకున్నందున అభినందించారు నిరంతరం ప్రజల్లో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలమన్ననను పొందిన జక్కుల నాగేశ్వరావు గారు మరల మంచి ఉన్నత పదవులు అందుకోవాలని ఆశిస్తూ పదవి విరమణ సందర్భంగా శాలువాలతో పూలమాలతో ఘనంగాసత్కరించారు ఈ కార్యక్రమంలోజడ అంజి యాదవ్, లక్క వెంకన్న, కస్తాల రామకృష్ణ, శీలం వెంకీ, చంద్రమౌళి, గొబ్బి రాము, శ్రీనివాస చారి, సాయి, అఖిల్, అన్ను, నాగరాజు, అమరబోయిన నాగరాజు, రాజశేఖర్ చారి, సుందర్ రావు, నరసింహారావు, నరసింహ, మహిళా కార్యకర్తలు, రత్నశ్రీ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు



**ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యం హై (రావి నారాయణరెడ్డి సిగ్నల్ కాలనీ, అనంతరం రోడ్డు)2 రెండు రైల్వే అండర్ పాస్ లను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించిన మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి1

మహబూబాద్ జిల్లా కేంద్రంలోని మూడవ రైల్వే లైన్ పనులు జరుగుతున్నందున అండర్ బ్రిడ్జి మూసివేయజ్డంతో మరియు అనంతారం రోడ్డు లోగల అండర్పాస్ మరియు సిగ్నల్ కాలనీ వద్దగల అండర్ పాస్ చాలా రోజులుగా రైల్వే లైన్ పనుల నేపథ్యంలో మూసివేయడంతో వెంటనే అవి కూడా ప్రారంభించాలని కోరుతూ నేడు స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ గారు రెండు అండర్పాస్లను సందర్శించగా వెంటనే పనులను పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకువచ్చి ట్రాఫిక్ ఇబ్బందుల నుండి ప్రజలను రక్షించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ స్థానిక రైల్వే మున్సిపల్ అధికారులను కోరడం జరిగింది, పనులు వేగవంతం చేసి ప్రజలకు వాహనదారులకు అన్ని వర్గాల కు వినియోగ్యానికి తేవాలని కోరారు. ఈ సందర్భంగా అండర్పాస్ ను పునరుద్ధరించాలని సిపిఐ ఆధ్వర్యంలో సందర్శించి నిరసన తెలపడం కూడా జరిగింది. సిగ్నల్ కాలనీ వద్ద ఉన్న అండర్పాస్ ను మరియు అనంతరం రోడ్డు లో గల అండర్ పాస్ లు ఎమ్మెల్యే సందర్శించి సత్వరంగా చర్యలు చేపట్టాలని రైల్వే మరీ మున్సిపల్ అధికారులను ఆదేశించారు సందర్శించిన వారిలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి సిపిఐ కాంగ్రెస్ నాయకులు ఖలీల్ శ0తన్ రామరాజు చింతకుంట్ల వెంకన్న పద్మం ప్రవీణ్ నాంచారి దాసు ఉప్పలయ్య వెంకన్న సురేష్ ఎడ్ల వేణు దిలీప్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## కమ్మ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం.

**కమ్మ కులస్తులు దాతృత్వంకు మారు పేరు కమ్మ కులస్తులతో పాటు అందరూ ఎదగాలి.**

**కమ్మ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ఆర్.కే ప్రసాద్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 1

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కమ్మ సంక్షేమ సంఘ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా జిల్లా సబ్ రిజిస్టర్ కడప రవీందర్,డాక్టర్ కల్వకూరి చంద్రశేఖర్, మహబూబాబాద్ జిల్లా కమ్మ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు రావూరి మాధవరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి నామ సైదుల్ తోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం రావూరి మాధవరావు మాట్లాడుతూకమ్మ కులస్తులు దాతృత్వంకు మారు పేరు అని,కమ్మ కులస్తులతో పాటు అందరూ ఎదగాలి,అన్ని కులాల అభివృద్ధి కి గాను ప్రతి ఒక్కరు కృషి చేయాలని కమ్మ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ఆర్.కే ప్రసాద్అన్నారు.కమ్మ సమాజం అన్ని రంగాల్లో ముందుకు సాగాలని,సమాజంలో సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేయాలని పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో మనమందరం రాజకీయాలకు అతీతంగా సేవలు చేయాలని,ప్రజల మనన్నలు పొందాలని సూచించారు.కమ్మ కులస్తులు ఐక్యంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ రిజిస్టర్ ఆడప రవీందర్ రావు,కండపనేని రత్నాకర్ రావు,కల్వకురి చంద్ర శేఖర్ రావు,శ్రీదేవి,జిల్లా గౌరవ అధ్యక్షులు రావూరి మాధవ్ రావు,నున్న రమణ,రావూరి ప్రభాకర్ రావు,ముక్క లక్ష్మణ్ రావు,నామా సైదులు,చిగురుపాటి ఉపేందర్,రాజేష్,లెనిన్ బాబు,శేషగిరి రావు,బాబు,వెంకటేశ్వర్ రావు, పాపారావు,మోహన్ రావు,బిక్షమయ్య,కుటుంబ రావు,శ్రీనివాస్ రావు,సత్యనారాయణ రావు గారితో పాటు గార్ల,బయ్యారం,డోర్నకల్ ,కురవి,మహబూబాబాద్ టౌన్ వివిధ మండలాల నుండి భారీ సంఖ్యలో కుల పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీకి మొండి చేయి చూపిన బడ్జెట్

**కార్పొరేట్లకు రాయితీలు పేదలకు భారాలు మోపిన కేంద్ర బడ్జెట్**

**గ్రామీణ పేదలను విస్మరించిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ రేపు జిల్లా వ్యాపిత నిరసన కార్యక్రమాలను తెలియజేయండి**

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపు**



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.01)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50,65,345 లక్షలకోట్ల బడ్జెట్ లో గ్రామీణ పేదలకు రాయితీలను కట్ చేసి బడా కార్పొరేట్లకు రాయితీలను ఇచ్చిందని,పేదలకు,రైతాంగానికి సబ్సిడీలను తగ్గించడానికి నిరసిస్తూ,వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా రేపు అన్ని కేంద్రాలలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపునిస్తోందని జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపిందని,ఆహార భద్రతకు పెద్ద ఎత్తున కోత విధించిందని గత సంవత్సరం బడ్జెట్లో 2.75 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్లో 2.4 కోట్లకు కుదించింద అన్నారు.ఇది దేశంలో ఉన్న 24 కోట్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు కోలుకోలేని దెబ్బ తగిలిందని ఆవేదన వెలిబుచ్చారు.యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో 1.19 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం 1.18 లక్షల కోట్లకు కుదించిందని,ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేయడానికి గత బడ్జెట్లో 54,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 32,486 కోట్లకు కుదించిందని,ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ కేటాయింపులు సంక్షేమ విద్యార్థుల స్కాలర్షిప్లు,ఫీజు రియంబర్స్మెంట్,సామాజిక పింఛన్లు అంగన్వాడీ కేంద్రాలకు నిధుల కేటాయింపు వంటి వాటి ఊసే లేదని,గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాకు గత బడ్జెట్లో 70 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈసారి 67 వేల కోట్లకు కుదించిందని,మరొక పక్క ప్రభుత్వ భూములు అమ్మకం ద్వారా 10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం ఆందోళన కలిగించే అంశమని తక్షణమే ఈ ప్రతిపాదనలను వెనక్కి తీసుకొని,సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని నర్సింహ డిమాండ్ చేశారు.



# మహాశివరాత్రికి మా వంతు విరాళం

## కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్

## కురవి వీరభద్ర స్వామిని దర్శించుకున్న డాక్టర్ వివేక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 1


మహబూబాబాద్ జిల్లా లోదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా బస్టాండ్ లో కూర్చోడానికి బెంచీలు,ఫ్యాన్స్ డొనేట్ చేయడం జరిగింది. భక్తులకు ఇబ్బంది కలిగించకుండా ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా రోడ్డు సౌకర్యం, మంచినీటి సౌకర్యం, వైద్య సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు .మా నుండి ప్రజలకు ఏ సహాయం కావాలని మేము సిద్ధం..ఈ కార్యక్రమంలో హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమ నాయక్, కిసాన్ పరివార్ కురవి మండల కోఆర్డినేటర్ గుగులోతు శివవర్మ నాయక్సీరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్, మరిపెడ మండలం కోఆర్డినేటర్ ఎడెల్లి వెంకన్న, వెంకటేశ్వర్లు, గణేష్,రవి తదితరులు పాల్గొన్నారు




## పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 1

మహబూబాబాద్ పట్టణంలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయం (కా..దుస్సా చేరాలు నగర్) నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్లో జిల్లా నూతన కార్యవర్గాన్ని 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గాన్ని పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ ప్రకటించారు. జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి: బాణోత్ దేవేందర్, సహాయ కార్యదర్శి వినోద్, కోశాధికారి ఎ నూతన్, సభ్యులు హనుమంతు సాగర్, రాంబాబు, సౌజన్య, సందీప్, కో ఆప్షన్ అదేవిధంగా ఈ కౌన్సిల్ లో జిల్లా విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యక్రమాలను, పలు విధాల తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించుకోవడం జరిగిందని జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులు నవీన్ దేవేందర్ లు తెలిపారు.




## సూర్య దిశ తెలుగు దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 31 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ శుక్రవారం క్యాలెండర్ ను మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..నేటి పోటీ ప్రపంచంలో మిగతా పత్రికల కంటే దీటుగా ఆకాంక్షించారు. నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో మరియు ప్రజల పక్షాన పనిచేస్తుందన్నారు .ప్రతినిత్యం ప్రతిరోజు ప్రజల సమస్యలను వెలికి తీసి ఎప్పుడు కప్పుడు ప్రభుత్వానికి సమాజానికి తెలియపరిచేలా సూర్యదిశ తెలుగు దిన పత్రిక పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు.ప్రజల కష్టాలను కార్మికుల సమస్యలను తెలుసుకుంటూ అధికారుల పాలకుల వారిదిగా పనిచేసే ప్రజా సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ బసప్ప,మాజీ సర్పంచ్ మనోహర్ ప్రకాష్,మాజీ సర్పంచ్ లింగోల యాదయ్య,ఎంపిటిసి అంబాజీరావు,ప్రవీణ్ పటేల్, విశ్వనాథ్,శ్రీరామ్, నర్సింలు, జ్ఞానేశ్వర్,సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య బోనమెత్తిన సమ్మన్న

**శ్రీకంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టపాన లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్**

**సమ్మయ్య గౌడ్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన గౌడ కులస్తులు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 1

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య (కంఠ మహేశ్వరుడి)గుడి నిర్మాణానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ,50,116 (యాభై వేల నూట పద హార్లు రూపాయలు ) రూపాయల భారీ విరాళం ఇటీవల అందజేశారు.గౌడ కులస్తులు విగ్రహ ప్రతిష్టాపనకు



ఆహ్వాన పత్రిక అందజేసి తప్పకుండా హాజరవ్వాలని కోరగా శుక్రవారం శ్రీ సురమాంబ కంఠ మహేశ్వరుడి విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని జలాభిషేకం చేశారు. అనంతరం ఇంటికన్నె గౌడ కులస్తుల తో పాటు గ్రామ ప్రజలంతా అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంపన్నులుగా ఉండాలని ఆ కంఠ మహేశ్వరుడిని కోరుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విరాళాధాత చిలువేరు సమయ గౌడను శాలువాతో సత్కరించి సన్మానించారు.అడిగిన వెంటనే స్పందించి భారీ విరాళం అందజేసినందుకు గాను గౌడ కులస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆ కంఠమహేశ్వరుడి ఆశీర్వాదం వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహా దారు సామల నర్సయ్య, ఎర్రంశెట్టి అశోక్ కుమార్ ,చాగంటి శ్రీను,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ మరియు ఇంటికన్నే గౌడ కుల పెద్దలు, ఆలయ కమిటీ బాధ్యులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ,..

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వేల గొంతుల లక్ష డప్పుల వాల్పోస్టర్ కర పత్రాలు ఆవిష్కరణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 1

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 26వ వార్డు మంద కొమురమ్మ నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ ఆధ్వర్యంలో చలో హైదరాబాదు వేల గొంతుల లక్ష డప్పుల వాల్ పోస్టర్స్ మరియు కరపత్రాలను పాటమ్మ రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు,అనంతరం మాట్లాడుతూ ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డబ్బులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రంలో ఉండబడిన ప్రతి జిల్లా ప్రతి మండలం ప్రతి గ్రామం నుండి ఊరికో ఒక బస్సు కుటుంబానికి డప్పు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు, సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ చేసుకునే సంపూర్ణ అధికారం రాష్ట్రాలకే ఉందంటూ ఇచ్చిన తీర్పు తో మాదిగ జాతి కుటుంబాలకు ఒక వెలుగునిచ్చిందనుకున్నాం, కాని కొన్ని శక్తులు ఎస్సీ వర్గీకరణ కాకుండా అడ్డుకోవడం వలన తెలంగాణ రాష్ట్రం వెనుకడుగు వేసింది, మన దండోరా ఉద్యమం 30 సంవత్సరాల పోరాటంలో భాగంగా ఎస్సీ వర్గీకరణ అంతిమ దిశకు చేరుకోవడం వలన దానిని బలపరుచుకునే విధంగా ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ భారీగా లక్షలాది మందితో తరలిరావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పోలెపాక ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్, ఎం ఎస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోలేపాక ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకన్న, విహెచ్పిఎస్ జిల్లా



అధ్యక్షులు ఎండి పాషా, ఎంఎస్పి జిల్లా ప్రచార కార్యదర్శి కందిపాటి బిక్షపతి, ఎంఎస్పి మహిళ అధికార ప్రతినిధి బోడ సుమిత్ర ఎంఎంఎస్ మహిళ జిల్లా అధికార ప్రతినిధి మంద సావిత్రి, మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పులి సోమయ్య మాదిగ, నెల్లికుదురు మండల అధ్యక్షులు తుళ్ల వెంకన్న, కేసముద్రం మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు, సిరోలు మండల ఇన్చార్జి కనకం బాబు, దంతాలపల్లి మండల నాయకులు మిడతపెల్లి సురేందర్,మధు దంతాల పెల్లి మండల అధ్యక్షులు లింగన్న, నెల్లికుదురు మండల నాయకులు దైద నరసయ్య, మహిళా జిల్లా నాయకురాలు గుంటుక రేణుక గుండెల సరిత, కోళ్ల చంద్రకళ, దైద వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు,

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు:

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి**

**ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ**

**ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి-01:

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా



అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ , జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 16 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 1658 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టం గా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, ఆర్.డి.ఓ కృష్ణవేణి, డి.పి.ఓ హరిప్రసాద్, సి.పి.ఓ సుబ్బారావు, హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీనరసింహ పగిడిరాయి గుట్ట వద్ద అన్నదాన

## కార్యక్రమం దాతల సహకారంతో నిర్వహించారు తెలంగాణ వాణి క్యాలెండర్ ఆవిష్కరణ చేసినారు



జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 2 హుజూర్నగర్ నియోజకవర్గ

ఘనంగా అన్నదాన కార్యక్రమం హుజూర్ నగర్ జనవరి 31 తెలంగాణ వాణి హుజూర్ నగర్ లోని శ్రీ లక్ష్మీ నరసింహ పడిగరాయగుట్ట వద్ద ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం దాతలు సహకారంతో నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన కార్యదర్శి పొనుగు పాటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం



పరబ్రహ్మస్వరూపమని సాక్షాత్తు ఆ దేవుని స్వరూపమని భావించి అందరికీ అన్నదానం దాతలు సహకారంతో అందిస్తున్నాం అదేవిధంగా తెలంగాణ వాణి క్యాలెండర్ వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు పత్రికా రంగం ప్రజల సమస్యల మీద అవినీతి మీద పోరాటం చేయాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో అన్నదానం దాత కుర్ర వెంకటి గుర్రం వెంకటరెడ్డి కోశాధికారి తోడేటి సర్వయ్య ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు




## యాదాద్రి భువనగిరి

## జిల్లాలో నూతనంగా రెండు గ్రామపంచాయతీలు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.01)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఏడు గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తూ గత ఆగస్టులో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.కాగా అప్పుడు గుర్జవానికుంట,ఇందిరానగర్ పెండింగ్ లో ఉండగా నిన్న గ్రామపంచాయతీలకు అనుమతిస్తూ గెజిట్ విడుదల చేసింది.దీంతో జిల్లాలో పంచాయతీల సంఖ్య 428 కి చేరాయి.



## భూధాన్ పోచంపల్లి

## మున్సిపల్ కమిషనర్ గా అంజన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.01)జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి నూతన మున్సిపల్ కమిషనర్ గా అంజన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు.ఆయన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ కి వచ్చారు.ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి దుండిగల్ కు బదిలీపై వెళ్లారు.

## శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్

## ఆలయ 28వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

### మహా అన్న ప్రసాదానికి 40 క్వింటాళ్ల బియ్యంని అందించిన ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 01

ఖానాపూర్ పట్టణంలో విశిష్టంగా జరిగే శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ ఆలయ 28 వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు .ఆలయ కమిటీకి మహా అన్న ప్రసాదానికి 40 క్వింటాళ్ల బియ్యంని అందించిడం జరిగింది ఈ సందర్బగంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజగావర్గంలో జరిగే ప్రతేక ఆలయ ఖానాపూర్ శ్రీ సాయి బాబా వార్షికోత్సవ వేడుకలు ప్రత్యేకం అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.





## భక్త రామదాసు గారి 392వ జయంతి వేడుకలు.

జనసముద్రం ఫిబ్రవరి 1 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.ప్రముఖ వాగ్గేయకారుడు భద్రాద్రి రామాలయ నిర్మాత భక్త రామదాసు గారి 392 వ జయంతి వేడుకలను శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన%శీ% శ్రీ చక్ర సిమెంట్స్ అధినేతల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ముందుగా భక్త రామదాసు విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి నూతన పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం రామదాసు చిత్రపటంతో పాటు ఇతర వాగ్గేయకారుల చిత్రపటాలతో రామ నామ సంకీర్తనలతో గిరి ప్రదక్షణ నిర్వహించారు. అనంతరం చిత్రకూట మండపంలో జరిగిన కార్యక్రమంలో అనేకమంది ప్రముఖ కళాకారులు తమ మధుర స్వరాలతో ఆహుతులను సంతృప్తి పరచారు. ఈ కార్యక్రమంలో రామాలయం కార్యనిర్వాహణాధికారి శ్రీమతి రమాదేవి, స్థానిక శృంగేరి మహాసంస్థానం ధర్మాధికారి కృష్ణమోహన్ అర్చకులు, వేద పండి తులు భక్తులు పాల్గొన్నారు. జైశ్రీరామ్ జై జై భద్రాచలం సీతా రామ్ అంటూ భక్తులు భక్త రామదాసు కు జేజేలు పలికారు.

## పూటకో మాట మాట్లాడే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజుల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

### కిసాన్ పరివర్ సీఈవో డాక్టర్ వివేక్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 01

మానుకోట జిల్లాలో దైవ కృపా అనాథ పిల్లలకు వారం రోజులు కింద మాట ఇచ్చారు. శనివారం తన ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న డాక్టర్ వివేక్. పూటకో మాట మాట్లాడే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజుల్లో కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ తన వంతుగా 50 కింటాల బియ్యాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా మూడు నెలలు టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేసిన డాక్టర్ వివేక్. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చారు. అనాథ పిల్లలతో కలిసి భోజనం చేసి వారికి తో రెండు గంటలపాటు గడపడం జరిగింది. ఈ సందర్భంగా సీఈవో డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఎన్ని జన్మలెత్తినా మీకు సహాయం చేసే గుణం నాకు దేవుడు ప్రసాదించాలని కోరుకుంటా..!. నేను బతికున్నంత కాలం అనాథ పిల్లలకు అండగా ఉంటా. ఈరోజు నుంచి మీరు నా కుటుంబ సభ్యులు, అదేవిధంగా ఉచిత టైలరింగ్ పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వంతో మాట్లాడి, టైలరింగ్ నేర్చుకున్న వారితో ఆన్లైన్ చేపించి కుట్టుమిషన్లు వచ్చే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎంత కష్టకాలంలోనైనా అనాథ పిల్లల్ని తక్కువ చేర్చుకొని సేవ చేస్తున్న బానోత్ లోకేష్ ని అభినందించి, శాలువాతో సన్మానించారు. దైవ కృప అనాథ ఆశ్రమ వ్యవస్థాపకులు బానోత్ లోకేష్ మాట్లాడుతూ ఆపదలో ఆపద్బాంధవుడు, జనహృదయనేత డాక్టర్ వివేక్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ ని ఉచితంగా టైలరింగ్ నేర్చుకున్న మహిళలు మరియు దైవ కృప అనాథ పిల్లల ఆశ్రమ వ్యవస్థాపకులు బానోతు లోకేష్ లు కలిసి సన్మానించారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలకై మహా ర్యాలీ విజయవంతం.

### మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్






జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పి టి ఎఫ్ ఫీజు బకాయిల గురించి 400 మంది మేనేజ్మెంట్ సభ్యులతో ధర్నా చౌక్ లో ధర్నా మరియు మహా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. తదనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసినారు.గత 16 నెలలుగా ప్రభుత్వము ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడం వలన కళాశాలలను నడపడం భారంగా మారింది. సిబ్బందికి జీతాలు చెల్లించ లేక, భవనాలకు అద్దెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నాం అంటూ చాలా సార్లు మా ఆవేదనను ప్రజా ప్రభుత్వము లోని నాయకులందరినీ కలిసి విన్నవించాము. చివరగా ఉపముఖ్యమంత్రి డిసెంబర్ నెలలో 20 వ తేదీ నాడు డిగ్రీ పిజి కళాశాలకు బకాయి ఫీజులను చెల్లిస్తామని మాకు పూర్తి హామీ ఇచ్చారు. కాని ఇంతవరకు ప్రభుత్వం 5% మొత్తాన్ని కూడా చెల్లించక పోవడం వలన మాలో ఆందోళన తీవ్రతరమైంది. సిబ్బంది నుండి భవన యజమానుల నుండి అప్పు ఇచ్చిన వారి నుండి తీవ్ర ఒత్తిడి పెరిగింది.కావున ఫీజు బకాయిలు వెంబడే చెల్లించాలి అని మా నిరసనను తెలియజేయడం జరిగింది. ఒకవేళ ప్రభుత్వం స్పందించి మాకు 10 రోజులలో న్యాయం చేయనట్లయితే మేము కఠినమైన నిర్ణయానికి వెళ్లాల్సి వస్తుందని అవసరమైతే కళాశాలలను నిరవధికంగా బంద్ చేసి పరీక్షలను కూడా నిర్వహించమని తెలిజేయనైనది.కావున ప్రభుత్వం వెంటనే బకాయి ఫీజులు చెల్లించి తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి మేనేజ్మెంట్ సభ్యులు మరియు అన్ని యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి ( కేయూ), సీతారాం రెడ్డి ( ఓయూ), నాగేందర్ రెడ్డి ( ఎంజియూ), వెంకటేశ్వర రావు (రిసీవ్), నారాయణ గౌడ్ ( పి యు), సంజీవ రెడ్డి ( టి యు), మరియు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు రామా రావు , భాస్కర్ రావు , రమేష్, నాగయ్య , నర్సింహ యాదవ్, మారయ్య, జైపాల్ రెడ్డి గాయత్రి శ్రీనివాస్, వేణుమాధవ్ సైదా రావు , స్పందన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ తరపున టీపీడీఎంఎ ప్రెసిడెంట్ డా"సూర్య నారాయణ రెడ్డి, కార్యదర్శి యాద.రామకృష్ణ ,కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీధర్ రావు పరమేశ్వర్కో శాధికారి శంకర్ మరియు దరిపల్లి ప్రవీణ్ కుమార్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ తో పాటు టీమ్ సభ్యులతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి వచ్చిన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యం, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మహత్మ గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను

## ఖండించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.01)

జనసముద్రం న్యూస్ ఆలేరు:-కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి పెడితే,బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా అబద్దపు ప్రచారాల మీద ద్రుష్టి పెడుతున్నారు.ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఎమ్మెల్యే ప్రతి పథకాల అమలు కోసం కృషి చేస్తుంటే సోషల్ మీడియా వేదికను ఈ బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే పనిలో ఉన్నారని మండిపడ్డారు.ఇలాంటి పనులు చేస్తున్నారనే ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చేబెట్టారని.ఇక మీద ఈ ఇలాంటి చిల్లర మల్లారా పనులు మానకపోతే మరోసారి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్తారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.



### గిరిజనులు ఎస్సీ, ఎస్టీల సమస్యల గురించి జాతీయ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ చర్చించిన జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 1

హైదరాబాద్ లో మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గిరిజనులు ఎస్సీ ఎస్టీ ల సమస్యల గురించి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ తో సుదీర్ఘంగా చర్చించిన లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్.ఈ సందర్భంగా జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి నిరుపేద డబ్బులులేని ప్రజల యొక్క సమస్యలను జాతీయ ఎస్టి కమిషన్ ఎన్ సి ఎస్టీ గ్రామ్ లో ఎటువంటి ఖర్చు లేకుండా ఆన్లైన్ లో కావచ్చు తమ ఫోన్లలో కావచ్చు అప్లై చేసుకుంటే వారికి అతి తొందర లో న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలియజేశారులి



## బయ్యారం మండలంలో 100 కేవిఏ ట్రాన్స్ఫర్మ్..

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నూతన ట్రాన్స్ఫారం.

### డిఈటి పెద్ది రాజ్యం..

జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 1 బయ్యారం మండల కేంద్రంలో 100 కేవీఏ నూతన ట్రాన్స్ఫారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డి ఈ టి పెద్దిరాజ్యం మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈరోజు బయ్యారం మండలం హెడ్ క్వాటర్లో వాసవి డిగ్రీ కాలేజీ లైన్ లో కొత్త 100Kట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు, అలాగే డామేజడ్ కేబుల్ లైన్ తీసి 5 వైర్ కన్వర్షన్ చేసి ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం ద్వారా లో వోల్టేజ్ సమస్య తీరుతుందని మరియు ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా అందుతుంది వారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, గ్రామస్తులు కొల్ల వెంకటేశ్వర్లు, మారం యాకుబ్ రెడ్డి (వైస్ ) సూరం సుధాకర్ రెడ్డి, కత్తి జంపన్న, చిట్టి బాబు, వెంకటేశ్వర్లు, విద్యుత్ అధికారులు డి ఈ టీ పెద్దిరాజ్యం, ఏ డి ఈ రమేష్, ఏఈ సుమన్, ఎల్ ఐ ఎండి సలీం, సిబంది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## డిండి ముదిరాజ్ సంఘం ఆర్థిక సాయం

జనసముద్రం ఫిబ్రవరి 01: డిండి :-నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని ముదిరాజ్ కుటుంబానికి చెందిన మందుల అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ సందర్భంగా శనివారం స్థానిక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులను పరమర్శించి సంఘం తరపున 15000/- రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోలం శ్రీనివాసులు, సంఘం సభ్యులు పోలం మల్లేష్,పోలం లక్ష్మణ్, గిరమోని శ్రీను,గుడిరాములు, నూకం చంద్రయ్య,తవిటి సుధాకర్,నూకం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అనంతాద్రి శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న హైకోర్ట్ జడ్జీ జస్టిస్ శ్రీమతి సూరేపల్లి నంద

**మర్యాదపూర్వకంగా కలిసిన జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి.**

**చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం క్రాంతి కుమార్**

**జుడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్**

**ప్రెసిడెంట్ శ్రీనివాస్ మరియు సభ్యులు**

**తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ జడ్జీ జస్టిస్ శ్రీమతి సూరేపల్లి నంద తన వ్యక్తిగత పర్యటనలో భాగంగా**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 1మహబూబాబాద్ పట్టణ పరిధిలోనిఅనంతాద్రి శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సకుటుంబ సపరివార సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గౌరవ జడ్జినీ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, తిరుపతి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం క్రాంతి కుమార్ జిల్లా జుడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మరియు సభ్యులు గౌరవ జడ్జిగారిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఈ సందర్భంగా జడ్జిగారు ఉద్యోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమరేందర్ న్యాయశాఖ ఉద్యోగుల సంగం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ టి ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె ముబీన్ అహ్మద్ మరియు అసోసియేట్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్ ,పూస శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్ టీ.కె.స్వరూప శివకుమార్ ,సీనియర్ సూపరింటెండెంట్ శ్రీమతి శైలజ, సంతోష్, డోలి .అనిల్ కుమార్ మొదలైన వారు ఉన్నారు.



## స్కానింగ్ కేంద్రాలను చట్ట ప్రకారం నిర్వహించాలి డిప్యూటీ డి ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ చైతన్యసూచనలు

జన సముద్రం ఫిబ్రవరి 1 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను చట్ట ప్రకారం నిర్వహించాలని డిప్యూటీ డి ఎమ్ అండ్ హెచ్ ఓ డా.ఆర్.పి.చైతన్య,డిప్యూటీ డి ఈ ఎమ్ ఓ ఎం.డి. ఫైజ్ మొహియుద్దీన్ సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్.భాస్కర్ నాయక్ ఆదేశాల మేరకు శనివారం డా.ఆర్.పి.చైతన్య, ఎం.డి. ఫైజ్ మొహియుద్దీన్ భద్రాచలంలోని అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్స్ లలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్స్ ను నిర్వహించే వారు ఎఫ్ ఫార్మ్ లో రికార్డులను నమోదు చేయాలని, నమోదు చేసిన ఎఫ్ ఫార్మ్ ను సకాలంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి పంపాలని, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## మాజీ ఎమ్మెల్యే పైళ్లను సన్మానించిన పారిజాత హాస్పిటల్ ఎండి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.02)

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని పారిజాత మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ కి మొదటి సారి విచ్చేసిన సంధర్భంగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని సన్మానించిన హాస్పిటల్ ఎండి నల్లమాస పారిజాత శ్రీకాంత్ గౌడ్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఏవి.కిరణ్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## సేవ్ గురుకుల్! గురుకుల్ ని కాపాడుకుందాం

**- మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో 5వ రోజు ఉత్తరాల ఉద్యమం**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.01)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమం ప్రారంభించారు.ఉత్తరాల ఉద్యమంలో గురుకుల్ పాఠశాల,కళాశాలలో చదువుకున్న వంటి పూర్వ విద్యార్థులు అందరూ ముందుకు వచ్చి ఈ యొక్క కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరడం జరిగింది.శనివారం రోజున 5వ రోజులో భాగంగా పి.శశిధరన్ ఉత్తరాల ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు,ఎమ్మెల్సీలకు,స్పీడ్ పోస్ట్ ద్వారా ఉత్తరాలు పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాజుల కంది ప్రేమ్ కుమార్,శివరాత్రి సురేష్ పాల్గొనడం జరిగింది.

## మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి 7వ వార్డు రజాలిపేట, సాలార్ తండ, ఇల్లందురోడ్ మధ్య నుండి ఎన్ .హెచ్ .930 పి (నూతన జాతీయ రహదారి) ఎలైన్మెంట్ మార్చడం గురించి.




మహేబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 1

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని సాలార్అండ, రజాలిపేట, ఇల్లందురోడ్ గిరిజన (లంబాడ) నివాసులము మరియు రైతులము, ప్లాటు వాసులము అయిన మేము తమరితో చేయు విన్నపము కేంద్రప్రభుత్వం వారు నూతనంగా నిర్మించ తలపెట్టిన ఎన్ . హెచ్ –930 పి (నూతన జాతీయ రహదారి) ఇట్టి నేషనల్ హైవే ప్రారంభించినపుడు హైవే ఎలైన్మెంట్ తండా బయట నుండి సుమారు 5 కిఎంమీ?ల బయట నుండి అనంతారం రోడ్డు కు ఉన్నది. అటువంటిది గత ప్రభుత్వము మాజీ యం.యల్.ఎ బానోతు శంకర్ నాయక్ మరియు అతని బినామి బారి పలుకుబడి కలిగి ఉన్నవారు గిరిజనుల దగ్గర తక్కువ ధరలకు భూముల కొని అట్టి భూమి రేటు కొరకు మరియు అట్టి భూమిలో హెూటల్స్, రిసార్ట్స్, బహుళ అంతస్థుల బిల్డింగ్స్ నిర్మించుకొని అట్టి పాత ఎలైన్మెంట్ను కావాలని మార్చినారు.ప్రస్థుతం వెళుతున్న ఎలైన్మెంట్ లో "హనుమాన్ టెంపుల్ ఉన్నది, చెరువు ఉన్నది, మరియు పాత ఎన్ . హెచ్ – 365 పై ఉన్న ప్లై ఒవర్ బ్రిడ్జ్ కొత్త హైవే కు 300 మీటర్స్ దూరములోనే కలదు. దాని వలన తండా కు గాని, పట్టణాకికి ఎలాంటి అభివృద్ధి చెందదు. గతములో కలెక్టర్ ఆఫీసు (సమీకృత జిల్లా కార్యాలయాల) కొరకు సేకరించిన భూములు కూడ మా స్వంత భూముల నుండే సేకరించారు, అలా కూడ మేము భూములు నష్టపోయి ఉన్నాము. ఇందులో దాదాపుగా 400 మంది తమకున్న చిన్న, చిన్న ఇండ్లు మరియు ఇండ్ల స్థలాలు, వ్యవసాయ భూములు మరియు దీనిలో ఆడపిల్లలకు తమ తల్లిదండ్రులు పసుపు కుంకుమ క్రింద ఇచ్చిన భూములు ఉండడముతో గత రెండు సంవత్సరాలు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారు. అదే పాత ఎలైన్మెంట్ ప్రకారం రోడ్డు వెళ్ళినచో మాకు జరిగే నష్టం తగ్గుతుంది. తండ కు 5 కి?మీఎల బయట నుండి హైవే తీసినచో పట్టణాభివృద్ధికి మరియు సిటీ కల్చర్ డెవలప్మెంట్ జరుగుతుంది. ఇప్పుడు కొత్త అలైన్మెంట్ వలన అధికంగా గిరిజనులు (లంబాడ) ప్రజలే నష్టపోవుతున్నారు. కావున దయామయులైన తమరు మా గిరిజన (లంబాడ) ప్రజలపై మీ యొక్క ప్రేమాభిమానాలు చూపి ఇట్టి నూతన జాతీయ రహాదారి ఎలైన్మెంట్ ను మొదటి సర్వే ప్రకారం ఉండే విధంగా లేక అందరికి ఆమోద యోగ్యంగా ఉండేవిధంగా చేసి మమ్ములని ఆదుకోని ఇట్టి విషయములో మాకు సహాయం చేయగలరని మా యొక్క మనవి.

# ప్రజా ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి బిఆర్ఎస్ చేస్తున్న కుట్ర

**బిఆర్ఎస్ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్న: ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ౧–

పది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమైనారని పింక్ మీడియా దుష్ప్రచారం చేస్తున్నదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెల్లడించారు. శనివారం పింక్ మీడియా దుష్ప్రచారాన్ని ఖండిస్తూ వీడియో విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశం అయ్యారని ఆ సమావేశానికి తాను కూడా వెళ్లినట్లు బిఆర్ఎస్ అనుకూల మీడియా తో పాటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం తాను నియోజకవర్గంలోనే పర్యటించారని, సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త వివాహానికి కూడా హాజరయ్యానని చెప్పారు. రహస్య సమావేశం అనేది బిఆర్ఎస్ సృష్టించిన కల్పితమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన అందిస్తూ ప్రతి రోజు ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటున్నారని ముఖ్యమంత్రి సహకారంతో ఆలేరును ఎన్నడు లేని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని వివరించారు. ఆలేరు నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు బీసీ సామాజిక వర్గానికి చెందిన తనపై పింక్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డ రాజకీయంగా ఎదగడం బిఆర్ఎస్ దొరలకు మింగుడు పడటం లేదని అందుకే తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఆలేరు అభివృద్ధి కావడం బిఆర్ఎస్ కు ఇష్టం లేనట్టు గా ఉందని ఈ దుష్ప్రచారం బట్టి అర్థమవుతుందని అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి టిఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా, ఎంత దుష్ప్రచారం చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కరువు కాల్చి వాతపెట్టిన బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి రాలేదని విమర్శించారు.

# దేశ భవితకు పునాది మీరు

**మీ ఓటుతో సమాధానం చెప్పండి**

**పట్టభద్రుల సమస్యలపై మీ గొంతుకనై ఉంటా**

**ఎమ్మెల్సీ స్వాతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**



ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 01

కరీంనగర్ లోని పద్మనాయక కల్యాణ మండపంలో జరిగిన యువత సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మెల్సీ పదవి అనేది ముఖ్యం కాదని నేను కేవలం సేవకున్ని సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నానని యువతను ప్రభుత్వం తప్పు తోవ పట్టించిందని గద్దెనెక్కి ఈరోజు యువతను మరిచిపోయారని ఆ యువత లేకుంటే ఈ ప్రభుత్వాలు మనుగడనే లేదని యువతకు యువ వికాస్ కింద ఐదు లక్షల వడ్డీ లేని రుణాన్ని ఇస్తానని డిగ్రీ చదువుకున్న వారికి లాప్టాప్ లు మరియు ఆడవారికి స్కూటీలు ఇస్తానని ఎన్నెన్నో హామీలు ఇచ్చి ఇలా మోసం చేశారని అన్నారు. ఎమ్మెల్సీ అనే పదవి ముఖ్యం కాదని నేను గతంలోనే చాలామంది ముఖ్యమంత్రులతో మంత్రులతో ఎమ్మెల్యేలతో సత్సంబంధాలు కలిగి ఉన్న వాడిని అని అన్నారు.నేను ఏ రోజు సంపాదించాలని అనుకోలేదని నేను సేవా మాత్రమే చేస్తూ వస్తున్నానని ఆ సేవే నన్ను ఇక్కడ వరకు తీసుకొచ్చిందని అన్నారు.ఆ సేవ చేసే గుణం ఉన్నది కాబట్టే కరోనా టైములో ప్రైవేటు టీచర్ల పరిస్థితిని చూడలేక నాటి ప్రభుత్వంతో కొట్లాడి 2000 రూపాయలు 25 కిలోల బియ్యం వచ్చేలా చేశానని అది కేవలం తెలంగాణ మాత్రమే సొంతమైందని వేరే ఇతర ఏ రాష్ట్రంలోనూ అమలు కాలేదని మరియు ప్రైవేట్ స్కూల్లో అన్ ట్రేని టీచర్ల కోసం డి.ఎల్.ఈ.డి సెంట్రల్ గవర్నమెంట్ ఒప్పించి డి.ఎల్.ఈ.డి తీసుకువచ్చానని దీని ద్వారా భారతదేశం లోని అన్ని రాష్ట్రాలకు లాభం కలిగిందని అన్నారు వందల కోట్లు ఖర్చు పెట్టడానికి రావడం లేదని వందల కోట్లు సంపాదించడానికి రావడం లేదని కేవలం సేవకుడిగా మాత్రమే మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి మీ సమస్యల పట్ల పోరాడి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నేను స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని ముఖ్యంగా చదువుకున్న యువత సరైన ప్రోత్సాహాలు లేక ఈ రోజున పెడదారులు పడుతున్నారని తనను గెలిపిస్తే యువతకు ప్రతి మండలాలలో రిసోర్స్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి శిక్షణ తరగతులు నిర్వహిస్తానని అన్నారు ముఖ్యంగా సరైన ఉద్యోగ అవకాశాలు లేకనే యువత పెడదారులు పడుతుందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ సంఘం ట్రస్మా తరపున ప్రతి మండలంలో రిజర్వేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి వీళ్ళ స్కిల్స్ డెవలప్మెంట్ కోసం కృషి చేస్తానని ప్రస్తుతం ఉన్న పరిజ్ఞానానికి తగ్గట్టు ట్రైనింగ్ ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు.



## ఘట్కేసర్ మున్సిపల్ ఒకటో వార్డ్ కౌన్సిలర్ సిహెచ్ వెంకట్ రెడ్డిని సన్మానించిన సింగరేణి కాలనీ సీనియర్ సిటిజన్స్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.01)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ గా 5 సంవత్సరాలు ప్రజాసేవలో ఉండి పదవి విరమణ చేసిన కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ చిలుకూరి గోపాల్ రెడ్డిలను సన్మానించిన ఒకటో వార్డు సభ్యులు మరియు సింగరేణి కాలనీ సీనియర్ సిటిజన్స్ ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు కౌన్సిలర్ గా మా కాలనీలకు ఎన్నో సేవలు అందించి పదవి విరమణ చేసిన సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి సన్మానించడం జరిగిందని పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ఉంటూ వారి అవసరతలు తీరుస్తూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలనీ సీనియర్ సిటిజన్స్ రాజిరెడ్డి, శ్యామసుందర్ రెడ్డి,రాజన్న,రాజకుమార్,కుమారస్వామి,సంజీవ రెడ్డి,అల్లం భరత్ కుమార్ రెడ్డి,జి .ప్రదీప్ చంద్ర,సిహెచ్ నాగసాయి మరియు ఒకటో వార్డు సభ్యులు సురేష్ రావు, చంద్రశేఖర్,బాబురావు,శ్రీధర్,ఫణి,రమేష్,కిరణ్,యుగంధర్,ముత్యం రెడ్డి తదితరులు పాల్గొని సన్మానిచ్చినారు.




## ఐటీసీ, చర్చ్ ఆధ్వర్యంలో జరిగిన ఘన, ద్రవ వ్యర్ధాలపై జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 1, నర్సరావుపేట.

పల్నాడు జిల్లా నర్సరావుపేట మునిసిపల్ గెస్ట్హౌస్ ట్రైనింగ్ హాల్లో 1.2.2025 అనగా శనివారం ఐటిసి,సెర్చ్ ఆధ్వర్యంలో ఘన మరియు ద్రవ వ్యర్ధాల నిర్వహణపై జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయకుమార్ అధ్యకతన జరిగింది. అలాగే రిసోర్స్ పర్సన్ ఫ్రాంక్లిన్ మురుగునీటిని శుద్ధి చేసి వాడుకునే విధానం, సోక్ పిట్ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లాలోని డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, స్వచ్ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్లు, ఏ పి సి శ్రీనివాస్, ట్రైనర్ బొల్లయ్య, మాడెబోయిన గురు ప్రసాద్, ఏసోబు, సతీష్ లు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం అనంతరం అందరికీ ఐ ఈ సి మెటీరియల్ అందించారు.

# ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధమ మహాసభలను విజయవంతం చేద్దాం.

### కార్పొరేట్ సంస్థల సంపద పునః పంపిణీ ద్వారానే సమ్మిళిత అభివృద్ధి సాధ్యం

### .2025 ఫిబ్రవరి 16,17 తేదీలలో రైల్వేకోడూరులో జరుగు ఏఐటీయూసీ



అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ ఫిబ్రవరి 1 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రైల్వే కోడూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి దాసరి జయచంద్ర కార్మికులతో కలసి పంచాయతీ ఆఫీస్ వద్ద కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. AITUC రైల్వే కోడూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి దాసరి జయచంద్ర గారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 న భారతదేశ ఆర్థిక రాజధాని ముంబై నగరంలో ఆవిర్భవించిన ఏఐటీయూసీ పుట్టుకతోనే బ్రిటిష్ పాలనకు వ్యతిరేక పోరాటంలో అగ్ర భాదన నిలబడింది. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటూనే భారతీయ కార్మిక వర్గాన్ని ఏకం చేసి ఐక్య పోరాటాలకు బాటలు వేసిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు బాలగంగాధర్ తిలక్, లాల లజపతిరాయ్ , జవహర్లాల్ నెహ్రూ ,సుభాష్ చంద్రబోస్, శ్రీపాద అమృత డాంగే, వివి గిరి, ఇంద్రజిత్ గుప్తా ,ఏబీ బర్ధన్ లాంటి త్యాగదనులు పోరాట యోధులు నాయకత్వం వహించిన సమరశీల పోరాట సంఘం ఏఐటీయూసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్, కే ఎల్ మహేంద్ర, ముక్కుధూమ్, మొహిద్దిన్, ఎస్ సత్యనారాయణ రెడ్డి, ఎంవీఎన్ కవర్ది, మల్లయ్య లింగం, వై విజయకుమార్, పొట్లూరి నాగేశ్వరరావు లాంటి వారి నాయకత్వంలో తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగాన నిలబడింది విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఆంధ్రుల త్రాగు సాగు నీటి కోసం పోలవరం ప్రాజెక్టు సాధనకై నాటి పాలకులతో రాజీలేని పోరాటాన్ని నడిపి అనేక మైళ్ళు రాళ్లను అధిగమించి విజయాలను ప్రజలకు అందించింది. పెట్టుబడిదారుల దోపిడీకి,



అణచివేతకు ఎదురొడ్డి బలిదానాలతో ప్రాణ త్యాగానికి సిద్ధపడ శ్రామిక వర్గాన్ని ఏకం చేస్తూ అమరవీరుల అడుగుజాడలలో కార్మిక ,ఉద్యోగ వర్గాలకు అండగా నిలుస్తూ నిరంతరం పోరుబాటన నడుస్తున్నది ఏఐటియుసి .దేశంలో ఎల్పిజి( సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ) అమల్లోకి వచ్చిన గత 30 ఏళ్ల నుండి కార్మిక హక్కులు కాలరాయపడుతున్నాయి. ఆధునిక దేవాలయాలైన ప్రభుత్వ రంగ సంస్థలను ఎయిర్పోర్టు, ఎయిర్లైన్స్, బిఎస్ఎన్ఎల్, రైల్వే డిఫెన్స్, బ్యాంకులు, ఎల్ఐసి, పో ర్టులు, ఆయిల్, గేఇల్, నాలుకో, టెల్కో ఒకటి కాదు అన్ని ప్రైవేట్- ప్రైవేట్- ప్రైవేట్ ఇది మోడీ మేనియా వందేళ్లుగా బ్రిటిష్ కాలం నుండి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చి శాశ్విత ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేశారు. సంగం పెట్టుకునే హక్కు లేదు, సమ్మె చేసే అవకాశం లేదు, ఉద్యోగ నియామకాలు లేవు అన్ని కాంట్రాక్టు ఉద్యోగులుగా, పకోడీ బండి బతుకులే. ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్ ,ఈఎస్ఐ ఉండవు ఈ విధానాల పై అన్ని జాతీయ కార్మిక సంఘాలను కూడగట్టి సార్వత్రిక సమ్మెలు ,బందులు ,హార్తాలు రూపొందించడం లో ఐఏటీయూసీ తనదైన క్రియాశీల పాత్ర నిర్వహిస్తుంది. మన రాష్ట్రంలో కూడా ఎన్నికలు ముందు అంగన్వాడి కార్మికులకు చైతన్య పరిచి 42 రోజులు నిరువధిక సమ్మెను, మున్సిపల్ కార్మికుల సమ్మెను%బ% నడపడంలో ఎఐటియుసి అగ్రభాగాన నిలబడింది. ఈ తరుణంలో 2025 ఫిబ్రవరి 16,17 రెండు రోజులపాటు రైల్వేకోడూరులో ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా మొదటి మహాసభలను నిర్వహించుకుంటున్నాము ఈ మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు పెంచలమ్మ, గజేంద్ర, వాణి ,కిషోర్, పుల్లయ్య ,పెంచలయ్య, శివ, రాజేష్ ,మునెమ్మ, రాజమ్మ, చిన్నక్క, రాజమ్మ ,సుబ్బమ్మ, లక్ష్మీదేవి, రాణి ,సుబ్బయ్య, వెంకటమ్మ ,అచ్చమ్మ మొదలగు కార్మికులందరూ పాల్గొనడం జరిగింది.



## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న కటికల

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 1.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి లో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. అలాగే సచివాలయం సిబ్బంది కూడా ఈకార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేయడం జరిగింది.



## యాడికి సి. ఐ. ఈరన్న ను కలిసిన ఎమ్మార్పీఎస్ సాకే ఓబులేష్

జనసముద్రం న్యూస్ జనవరి 01 ( పామిడి )ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు శనివారం రోజున ,యాడికి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈరన్న కి ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో వారికి శాలువాతో సత్కరించారు సీఐ వీరన్న మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, ఎస్సీ ఎస్టీ జేఏసీ సీనియర్ నాయకుడు రాయల చెరువు మహేష్, కమ్మగిరి, మస్తాన్, కొండూరు బబ్లు, సూర్యనారాయణ, విశ్వం, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతల సహాయంతో 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 1.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం దాతల సహకారంతో 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ అన్నప్రసాద పంపిణీ కి ఈ వారం దాతలుగా పిన్నిలి నాగరాజు ధర్మపత్ని లక్ష్మీ కోటమ్మ , కల్లూరి రామారావు ధర్మపత్ని హైమావతి, దేవరశెట్టి మల్లికార్జునరావు ధర్మపత్ని పార్వతి దేవి, వెచ్చ సీతారామాంజనేయులు ధర్మపత్ని రాజ్యలక్ష్మి , చిట్టిప్రోలు పూర్ణచంద్రరావు ధర్మపత్ని సంధ్యారాణి, ఉప్పలపాటి అరుణ్ కుమార్ ధర్మపత్ని చండి కుమారుడు వేదాన్స్ సహకారంతో 300 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది .ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, భవిరిశెట్టి గురవయ్య , ఇమ్మడిశెట్టి సాంబశివరావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు గుండా నాగ మల్లేశ్వరి, చింతల శారద,పల్లా పద్మ , కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, ఊటుకూరి వెంకాయమ్మ , గుండా మహేశ్వరి, కర్ణ లావణ్య , దేవరకొండ శైలజ, మాలే అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ భగవాన్ గీత యజ్ఞయకోటి నామోత్సవం

### పెద్ద ఎత్తున తరలి రానున్న భక్తులు.

### భక్తులకుభారీ ఏర్పాట్లు



జనసముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 01.

సర్వ జీవ శ్రేయస్సుబి సర్వలోక శాంతి కొరకు ఆదివారం శ్రీ పరబ్రహ్మ కాశీ విశ్వనాథ స్వామి సత్సంగం ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ గీత యజ్ఞం... కోటి నామోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ పరబ్రహ్మ కాశీ విశ్వనాథ స్వామి సత్సంగ నిర్వాహకులు తెలిపారు. శనివారం కాశీ విశ్వనాథం స్వామి విలేకరులతోమాట్లాడుతూ స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో శ్రీ భగవాన్ గీత యజ్ఞం సందర్భంగా సత్సంగము, కోటి నామోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. "హరే రామ హరే రామ రామ రామ హరే హరే" "హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే", భక్తి యోగ పారాయణం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉభయ గుంటూరు జిల్లాల నుండి తెలంగాణ, రాయలసీమ ప్రాంతల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలిరానట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కోటి నామోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కాశీవిశ్వనాథ స్వామి తెలిపారు.



## ముటుకూరులో కందులు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్క్ ఫెడ్ డిఎం. కృష్ణారావు



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 1, దుర్గి.పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామం నందు మార్క్ ఫెడ్ ను డి ఎం ఆర్.ఎస్. కృష్ణారావు పాల్గొని కందులు కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందిలో తేమశాతం12 శాతం, వ్యర్థ పదార్థాలు 2 శాతం, దెబ్బతిన్న గింజలు 3 శాతం, ముతక మరియు పూర్తిగా తయారు కాని గింజలు 3 శాతం, పాక్షికంగా రంగు మారిన మరియు విరిగిన గింజలు 3శాతం, పురుగు కుట్టిన గింజలు 3శాతం నాణ్యత ప్రమాణాలు కలిగిన కందులను మాత్రమే కొనుగోలు చేస్తారు. నగదును రైతు బ్యాంకు ఖాతాలోకి నేరుగా చెల్లిస్తారు. ఈ కార్యక్రమం ఏపీ ఏపీ మార్కెట్ ఫెడ్ మరియు ఏపీ నా ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ నుండి హరి గోపాల్, దుర్గి మండల వ్యవసాయ అధికారి వై. అమర్ రెడ్డి, వి హెచ్ ఎ అశోక్,



## నూతన గృహప్రవేశం వేడుకల్లో వైయస్సార్సీపి నాయకుడు కత్రిమల పెమ్మక చెన్నకేశవరెడ్డి

జనసముద్రం న్యూస్ జనవరి 01( పామిడి )అనంతపురం పట్టణం కు చెందిన శ్రీనివాసరెడ్డి పిలుపు మేరకు వారి నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైయస్సార్సీపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కత్రిమల చెన్నకేశవరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు నాగూరు ఈశ్వర్ రెడ్డి, శివ యాదవ్, జనార్ధన్ రెడ్డి, ధనుంజయ, కాసిమ్ వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.





## వెయిట్ లిఫ్టింగ్ లో స్వర్ణ పతకం కైవసం చేసుకున్న నీలం రాజు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 1, మాచర్ల.ఉత్తరాఖండ్ లో జరిగిన 38వ జాతీయ క్రీడల్లో 67 కిలోల వెయిట్ లిఫ్టింగ్ లో మాచర్ల కు చెందిన నీలం రాజు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కృషి మన రాష్ట్రం గర్వపడేలా చేశాయి. మీ భవిష్యత్తు ప్రయత్నాలలో మరిన్ని విజయాలు కొనసాగించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రికి పరికరాల కొనుగోళ్ళకు ఒప్పందం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 1, నర్సరావుపేట, మాచర్ల.

పల్నాడు జిల్లాలోని మాచర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు 16 కీలక వైద్య పరికరాలను 72.98 లక్షల నిధులతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. పవర్ గ్రిడ్ సాదరన్ ఇంటర్ కనెక్టర్ ట్రాన్స్మిషన్ సిస్టం లిమిటెడ్ నిధులను చేకూరుస్తుంది. ఈ మేరకు కలెక్టర్ పి .అరుణ్ బాబు సమక్షంలో పిఎస్ఎల్ ప్రతినిధులకు జిల్లా అధికారులకు మధ్య ఎంఓయు కుదిరింది. సహకారంతో వైద్య సేవలను గణనీయంగా మెరుగుపరచవచ్చున్నారు.




## మాచర్ల ఆర్టీసీ డి.యం వీరాస్వామి కి డిపో సిబ్బంది చిరు సన్మానం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 1, మాచర్ల.

గణతంత్ర దినోత్సవం రోజైన జనవరి 26-1-25 తేదీన పల్నాడు జిల్లా కలెక్టరు పి.అరుణబాబు చేతుల మీదుగా ఉత్తమ డిపో మేనేజర్ గా పురస్కారం అందుకున్న సందర్భంగా మాచర్ల డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి కి మాచర్ల ఆర్టీసీ డిపోలోని కార్యాలయ సిబ్బంది మరియు సూపర్వైజర్లు అందరూ కలసి శనివారం చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమమునకు అసిస్టెంట్ మేనేజర్ యెర్రయ్య , సూపరింటెండెంట్ మురళి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విజయం సాధించిన నీలం రాజుకు వడ్డెర కులస్తుల తరుపున శుభాకాంక్షలు తెలిపిన కొమెర



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 1, మాచర్ల.ఉత్తరాఖండ్ లో జరిగిన 38వ జాతీయ క్రీడల్లో 67కిలోల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వడ్డెర ముద్దు బిడ్డ ,జాతి యువ కెరటం, పల్నాడు ముద్దుబిడ్డ, మాచర్ల మహారాజు మాకొమెర నీలం రాజు కు గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా వడ్డెర కుల బంధువులందరి తరపు నుంచి. మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు వారి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# నకిలీ మద్యం పై ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు

- ఈ దాడుల్లో 29వ తేదీన ఇద్దరు అరెస్టు కోర్టుకు హాజరు పరచడం
- ఫిబ్రవరి 1న ఆరుగురు మీ పట్టుకోవడం



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
ఫిబ్రవరి 1 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలో 29 జనవరి రైల్వే కోడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అనంతరాజుపేటలో పట్టుబడిన నకిలీ మద్యం కేసుకు సంబంధించి తదుపరి విచారణలో భాగంగా ఈరోజు కడప ఎక్సైజ్ ఇన్ ఫోర్స్ మెంట్ అధికారులు అన్నమయ్య స్టార్ స్పోర్ట్స్ ఎక్స్చేంజ్ ఇన్స్పెక్టర్ మరియు రైల్వే కోడూర్ ఎక్స్చేంజ్ ఇన్స్పెక్టర్ తిరుపతి పట్టణం చేరుకుని తిరుపతి ఎక్స్చేంజ్ పోలీస్ వారితో కలిసి పై కేసులోని ఏ 3 ముద్దాయి అయినా ఆర్ వెంకటరమణ అను వ్యక్తికి చెందిన ఉండి ఇండ్లలో చోదాలు నిర్వహించి భారీ ఎత్తున నిల్వ ఉంచిన 85 లీటర్లు స్పిరిట్ 34000 నకిలీ లేబుల్స్ 10 50 నకిలీ మద్యం సీసాలు 7000 ఖాళీ సీసాలు 7000 సీసా మూతలు మరియు a3 ముద్దాయి నకిలీ మద్యం రవాణాకు ఉపయోగించుకున్న టయోటా గ్లాజ కారును సీజ్ చేయడం జరిగినది అంతేకాకుండా నకిలీ మద్యం అమ్మగా వచ్చిన 605500/- రూ మొత్తమును a3 ముద్దాయి అయినా వెంకటరమణ దగ్గర నుండి సీజ్ చేయడం జరిగినది తదుపరి తిరుపతి నుంచి రైల్వేకోడూరు చేరుకున్న ఎక్స్చేంజ్ అధికారులపై సీట్ చేసిన నకిలీ లేబుల్ ని తయారు చేస్తున్న చిన్న వరంపాడు ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న శివశంకర్ నాయుడు అను వ్యక్తిని అరెస్టు చేసి అతను వద్దనుండి నకిలీ లేబుల్ తో పాటు తయారు ఉపయోగిస్తున్న కంప్యూటర్ మరియు ప్రింటర్ ని స్వాధీనం చేసుకోవడం జరిగినది అనంతరం పై దాడుల్లో ఏ త్రీ ముద్దాయినా వెంకటరమణాకు సహాయపడుతున్న తిరుపతికి చెందిన చికెన్ శ్రీను మహేశ్వర్ అను విద్దుని వ్యక్తులను అదేవిధంగా చిన్న వరం పాడులో ఉండే నకిలీ మద్యం అమ్మకాలకు సహాయపడుతున్న నరసింహ అనే వ్యక్తిని కూడా అరెస్టు చేయడం జరిగినది సుబ్బయ్య మరియు జై బాబు తిరుపతిలో అరెస్టు చేయడం జరిగినది పై దాడుల్లో మొత్తం మూడు వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది పై కేసుల్లో స్పిరిట్ సప్లై చేసిన హైదరాబాదుకు చెందిన చరణ్జిత్ సింగ్ మరియు సీసా మూతలు సప్లై చేసిన హైదరాబాద్ కు చెందిన అక్షయను అరెస్టు చేయవలసి ఉన్నది అని కడప అసిస్టెంట్ కమిషనర్ వి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు ఈ దాడుల్లో రాయచోటి స్టార్ స్పోర్ట్స్ సిఐ ఎల్లయ్య కడప ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ నీలకంఠారెడ్డి రైల్వే కోడూర్ ఎక్స్చేంజ్ సీఐ కే తులసి మరియు సిబ్బంది పాల్గొన్నారు..

# పేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

# చైర్మన్ & నిత్య అన్నదానం సేవకులు: సుబ్రహ్మణ్యం స్వామి



ముక్కా వారి పల్లి జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 01 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రభుత్వ గ్రామ సచివాలయం ప్రభుత్వ రైతు భరోసా కేంద్రం ప్రభుత్వ పశు వైద్యశాల, బిఎస్ఎన్ఎల్ కార్యాలయాలు కలిగి ఉన్న మక్కా వారి పల్లె, మెయిన్ రోడ్ ప్రక్కన ఉన్న ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం నందు పేద మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ అన్ని ప్రాంతాల వారికి టైలరింగ్ నేర్చుకోవాలి అనుకున్న పేద మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ అందిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం మహిళా మేనేజర్ హేమలత ఒక ప్రకటనలో తెలిపారు.

కార్యాలయం నందు స్వయంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల సమయం లో నేరుగా సంప్రదించాలని తెలిపారు పూర్తి వివరాల కొరకు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు 8688529454,7386101853,9703105755 ,903005755

# వినియోగదారులు విద్యుత్ బిల్లును క్యూఆర్ కోడ్ ద్వారా సులువుగా కట్టవచ్చు

# విద్యుత్తు శాఖ ఈఇ, ఏడి, ఏ ఈ వినియోగదారులకు వివరించడం




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
ఫిబ్రవరి 1 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రాజంపేట మరియు రైల్వే కోడూర్ విద్యుత్తు ఈ ఈ ఏడి ఏఈ విలేకరుల సమావేశంలో విద్యుత్ వినియోగదారులు సులభంగా విద్యుత్ బిల్లులు చెల్లించుటకు విద్యుత్ శాఖ వారు మీకు ఇచ్చే బిల్లులో క్యూ ఆర్ కోడ్ ను పొందుపరిచారు. ఏదైనా యూపీఐ యాప్ ద్వారా ( ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం మరియు అమెజాన్ పే. ఈ టి సి) ను ఓపెన్ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి సులభంగా బిల్లులు కట్టవచ్చును. విద్యుత్ బిల్లు ఇచ్చిన 15 రోజుల లోపల బిల్లు కట్టుటవలన ఎటువంటి చార్జెస్ మరియు లేట్ ఫీ లు ఉండవు అలాగే బిల్లులో క్యూ ఆర్ కోడ్ చెరిగిపోకుండా ఉంటుంది. యూపీఐ యాప్ ద్వారా బిల్లులు కడుతున్నప్పుడు బిల్లులోని వివరములు గమనించగలరు. బిల్లులోని డబ్బులు మరియు యూపీఐ యాప్ లోని డబ్బులు సమానంగా ఉండాలి.

# గుండ్లపాడు లో పుష్పాలంకరణ కార్యక్రమంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి టిడిపి నాయకులు





జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 1, వెల్దుర్తి.
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో
కీ. శే తోట చంద్రయ్య మేనల్లుడు జవిశెట్టి సందయ్య కుమార్తె నాగశ్రీ పుష్పాలంకరణ కార్యక్రమంలో మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో పాటు మాచర్ల పట్టణ టీడీపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, కుర్రి శివారెడ్డి, మాచర్ల నియోజక వర్గ ఏస్.టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్ మరియు పలువురు టీడీపీనాయకులుహాజరై చిరంజీవిని ఆశీర్వదించడం జరిగింది.




## ఐటీసీ, చర్చ్ ఆధ్వర్యంలో జరిగిన ఘన, ద్రవ వ్యర్థాలపై జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 1, నర్సరావుపేట.
పల్నాడు జిల్లా నర్సరావుపేట మునిసిపల్ గెస్ట్హౌస్ ట్రైనింగ్ హాల్లో 1.2.2025 అనగా శనివారం ఐటిసి,సెర్ప్ ఆధ్వర్యంలో ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణపై జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయకుమార్ అధ్యకతన జరిగింది. అలాగే రిసోర్స్ పర్సన్ ఫ్రాంక్లిన్ మురుగునీటిని శుద్ధి చేసి వాడుకునే విధానం, సోక్ పిట్ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లాలోని డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, స్వచ్ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్లు, ఏ పి సి శ్రీనివాస్, ట్రైనర్ బొల్లయ్య, మాడెబోయిన గురు ప్రసాద్, ఏసోబు, సతీష్ లు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం అనంతరం అందరికీ ఐ ఈ సి మెటీరియల్ అందించారు.

fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి
ఫిబ్రవరి ,1 జనసముద్రం న్యూస్:
శనివారం రోజు సంబేపల్లి లో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి.. పాల్గొన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# డిండిలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 01: డిండి :
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల చేత ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.
ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఇస్లావత్ గొప్యా నాయక్,పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై విద్యార్థులను అభినందించిబాధ్యతలలోప్రతిభకనబరిచినవిద్యార్థులకుబహుమతుల ను అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..
అధికారులుగా,ఉపాధ్యాయులుగా మరియు అనధికారులుగా బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులే భవిష్యత్తులోకూడాఆపదవులలోస్థిరపడాలనిఆశీర్వదించారు. ఎమ్మెల్యేగాటి. దివ్య,కలెక్టర్లుగాడి. పావని,ఎస్ జరుష, మాధురి,డీఈఓగాశ్రావణి,ఎంఈఓగానవనీత,ప్రధానోపాధ్యాయులుగా జి. దీపాలి,గణిత ఉపాధ్యాయులుగా కాసుల శ్రీనిధి లు బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులుజి. రామారావు,ఉపాధ్యాయులుఎన్. బుజ్జిరాణి,కె. శ్వేత,ఎం. తరుణ్,సిహెచ్. సందీప్,బి. ఆంజనేయుల,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

# - జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 01)
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:- వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈనెల మూడవ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు .ప్రజలంతా గమనించి సహకరించాలని,ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని కలెక్టర్ తెలిపారు.

# మత్యకారుడి పై వైసిపి నాయకుడు దాడి..



జనసముద్రం న్యూస్ విజయపురిసౌత్. ఫిబ్రవరి 1. మత్యకారుడిపై వైసిపి నాయకుడు దాడిచేసి గాయపరిచిన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్ లో ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే విజయపురిసౌత్ లోని డౌన్ మార్కెట్ కు చెందిన మైలపల్లి దేవుడు గత సోమవారం తన ఇంట్లో నిద్రిస్తుండగా ఉండగా అర్ధరాత్రి సమయంలో అదే ప్రాంతం లో నివాసం ఉంటున్న వైసీపీ నాయకుడు మైలపల్లి పూరీ తో పాటు మరో వ్యక్తి దేవుడి ఇంట్లోకి చొరబడి దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అనంతరం బాధితుడు దేవుడిని అతని భార్య కోదండమ్మ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,విజయపురి సౌత్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

# ఎమ్మెల్యే జూలకంటి ని కలిసిన 63వ బూత్ ఇంచార్జ్ ఎస్కే జానీ భాష



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 1, మాచర్ల.
మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ని మాచర్ల పట్టణ పదోవార్డు లోని 63వ బూత్ ఇంచార్జ్ ఎస్కే జానీ భాషా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈసందర్భంగా పదో వార్డు లో సమస్యల్ని ఎమ్మెల్యే కి తెలియపరచడం జరిగిందని జానీ భాష తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తున్న

# పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి



జనసముద్రం న్యూస్ జనవరి 01 ( పామిడి రూరల్ )
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం లో పోగురురు గ్రామం నందు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదాశాల మేరకు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు చేనేతలకు కార్మికులకు డప్పు కార్మికులకు ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం పోగురురు గ్రామంలో మండల కన్వీనర్ ముసల్ రెడ్డి చేతుల మీదుగా చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram